ఎప్పుడైనా, మీలో ఎవరైనా మస్జిదు లోపలికి ప్రవేశిస్తూ ఉంటే, అతడు ప్రవక్తపై సలాం పంపి ఇలా పలకాలి: “అల్లాహుమ్మఫ్’తహ్ లీ అబ్వాబ రహ్మతిక

అబూ హురైరాహ్ రదియల్లాహు అన్హు ఉల్లేఖన: “రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం ఇలా పలికినారు: «ఎప్పుడైనా, మీలో ఎవరైనా మస్జిదు లోపలికి ప్రవేశిస్తూ ఉంటే, అతడు ప్రవక్తపై సలాం పంపి ఇలా పలకాలి: “అల్లాహుమ్మఫ్’తహ్ లీ అబ్వాబ రహ్మతిక” (ఓ అల్లాహ్! నా కొరకు నీ కరుణాకటాక్షముల ద్వారములను తెరువుము), అలాగే మస్జిదు నుండి బయటకు వెళ్ళునపుడు అతడు ప్రవక్తపై సలాం పంపి ఇలా పలకాలి: “అల్లాహుమ్మ అ’సిమ్నీ మినష్ షైతానిర్రజీమ్” (ఓ అల్లాహ్! బహిష్కరింపబడిన షైతాన్ నుండి నన్ను రక్షించు)», మరియు హాకిం ఉల్లేఖన ప్రకారం: «అలాగే బయటకు వెళ్ళునపుడు అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై సలాం పంపి ఇలా పలకాలి: “అల్లాహుమ్మ అజిర్నీ మినష్ షైతానిర్రజీమ్” (ఓ అల్లాహ్! బహిష్కరింపబడిన షైతాన్ నుండి నాకు శరణు ప్రసాదించు)».
[హసన్ హదీథు] [ఇబ్న్ మాజహ్ మరియు హాకిమ్ నమోదు చేసినారు:]

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ఒక ముస్లిం మస్జిదులోనికి ప్రవేశించాలనుకున్నప్పుడు, అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంపై ఈ విధంగా సలాం పంపాలని మార్గదర్శకం చేశారు: అల్లాహుమ్మ సల్లి వసల్లిమ్ అలా ముహమ్మద్, ఆ తర్వాత ఇలా పలకాలి: (అల్లాహుమ్మఫ్’తహ్ లీ అబ్వాబ రహ్మతిక). మరియు బయటకు వెళ్ళినప్పుడు ప్రవక్తపై సలాం పలకాలి మరియు ఇలా చెప్పాలి: (అల్లాహుమ్మ ఇ’సిమ్నీ మినష్షైతానిర్రజీమ్), మరియు హాకిమ్ ఉల్లేఖన ప్రకారం: ఇలా చెప్పాలి: (అల్లాహుమ్మ అజిర్నీ మినష్షైతానిర్రజీమ్).

https://sunnah.global/hadeeth/te/show/65418